| | | | |
|---|---|---|---|
| **PUBLICATION** | Sakshi | **DATE** | 11.02.2019 |
| **EDITION** | Bangalore | **PAGE NO** | 12 |
| **HEADLINE** | Ultimate aim of Education is not Employment, but Empowerment & Enlightenment, says Honourable Vice President of India, M. Venkaiah Naidu | | |

# చదువు లక్ష్యం ఉద్యోగం కారాదు

- నైపుణ్యాభివృద్ధితోనే ఆర్థిక ప్రగతి
- ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు సూచన



అధ్యాపకులను గౌరవిస్తున్న ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

శివాజీనగర: జీవితంలో వచ్చే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవటానికి విద్య ఉపయోగపడాలి, అంతే తప్ప ఉద్యోగమే లక్ష్యంగా మాత్రం ఉండరాదని ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు. ఆదివారం నగరంలోని సీఎంఆర్ విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 'ఉద్యోగం కోసమే విద్యను పరిమితం చేయరాదు. తాము పొందే విద్యతో ఉద్యోగాలను సృష్టించే సామర్థ్యాన్ని పెంచుకోవాలి. ప్రతి విద్యా సంస్థ ప్రాథమిక విద్యా నాణ్యతకు అధిక ప్రాధాన్యత కల్పించాలి. భారతదేశ విద్యా వ్యవస్థ నేడు ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందింది. భారత విద్యా వ్యవస్థలో మార్పులు రావాలనే నిపుణుల సలహాను నునూ ఆమోదిస్తాను. విద్యా సంస్థలు విద్యతో పాటు కౌశల్యాభివృద్ధి వైపు కూడా దృష్టి సారించాలి. కౌశల్యాభివృద్ధి ఆర్థికాభివృద్ధికి సహకరిస్తుంది. చదువులో 50 శాతం పాఠ్యాంశాలకు, మిగతా 50 శాతం ధేహదారుఢ్య విద్యకు పెద్దపీట వేయాలి. సదృఢమైన దేహం ఉంటే అన్ని సాధనలకు సహకరిస్తుంది. భారతదేశంలో పుట్టిన యోగాకు విదేశాల్లోను నేడు అధిక ప్రాధాన్యత లభిస్తోంది.

పాశ్చాత్యశైలి ఆహార సేవనంతో ఆరోగ్య సంరక్షణ సాధ్యం కాదు. స్థానిక ఆహార విధానాలకే ప్రాధాన్యమివ్వాలి. అనాది కాలం నుంచి భారతదేశంలో మహిళలను గౌరవిస్తూ వస్తున్నారు. యువకులు తల్లిదండ్రులను, జన్మభూమిని, మాతృభాషను, దేశాభిమానాన్ని, గురువుపై భక్తిని ఎల్లప్పుడు కలిగి ఉండాలి' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు అవార్డులను అందజేశారు.